

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 389 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 8 ఏప్రిల్ 2025 | వెల : 4/-

# మంచినీరు సరఫరా,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి





### జలమండలి జీఎంకు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ వినతి...

**ఉప్పల్,ఏప్రిల్ 07 (సూర్యరేఖ)** మీర్పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మంచినీరు సరఫరా సమస్యలపై జలమండలి జీఎం సంతోష్ కుమార్ తో సోమవారం హెచ్బీ కాలనీ మీర్పేట్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ సమావేశమయ్యారు.ఈ సమావేశంలో మీర్పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం వెంకటేశ్వర స్వామీ ఆలయం,రాజీవ్ నగర్ కృష్ణానగర్ రోడ్ నెంబర్ 1,7 డ్రైనేజీ,ఇంద్రనగర్ ఫేజ్-1 గాంధీ విగ్రహం వెనకాల,వేసవి కాల దృష్ట్యా మెరుగైన మంచినీటి సరఫరా కోసం మరి కొన్ని జంక్షన్ల ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ సూచించారు.కాలనీలలో మంచినీరు సరఫరా, డ్రైనేజీ సమస్యలపై జలమండలి జీఎం సంతోష్ తో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమావేశమై కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ వినతి పత్రం అందజేశారు.తాగునీటి సరఫరా సక్రమంగా రావడం లేదని,మల్కాజిగిరి జలమండ లి సిబ్బంది మెయింటెనెన్స్ చేయకపోవడం వల్ల రాఘవేంద్ర నగర్,జవహర్ నగర్ డ్రైనేజీ పైప్ లైన్ ఓవర్ ఫ్లో అయి హెచ్ బీకాలనీ ఫేజ్-1,వెంక టేశ్వరనగర్ కాలనీ రోడ్లపై చేరి కాలనీవాసుల ఇబ్బందులకు గురి అవుతున్నారని హెచ్ బీ కాలనీ ఫేజ్-2 మురుగు నీటితో కలుషితంగా వస్తున్న యని,సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాల్సింది గా కార్పొరేటర్ కోరారు.ఈ కార్యక్రమంలో డీజీఎం సతీష్,ఏఈ వేణుగోపాల్, హెచ్ బీకాలనీ ఫేజ్-1 ఫేజ్-2 కాలనీల అధ్యక్షులు శివరాం ప్రసాద్ వెంకటాచారి నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకవర్ధిని డిగ్రీ కళాశాల వీడ్కోలు సమావేశం





**మంచిర్యాల,ఏప్రిల్ 07(సూర్యరేఖ)** మంచిర్యాల వివేకవర్ధిని పీజీ డిగ్రీ కళాశాల ప్రేమపూర్వక వీడ్కోలు సమావేశాన్ని సోమవారం మందమర్రి పట్టణంలోని సాయిమిత్ర గార్డెన్ లో హుషారెత్తించిన నృత్యాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చంద్రమోహన్ గౌడ్ ఉదారీ మాట్లాడుతూ...చదువు చెప్పిన గురువులను తోటి విద్యార్థులను ఎన్నటికీ మరువరాదని అన్నారు. ఉన్నత చదువులు చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు.నిరంతర కృషి క్రమశిక్షణతోనే విజయం సాధించవచ్చని,ఓర్పు అంకితభావంతో కష్టపడి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని విద్యార్థులను చైతన్యపరిచి వారి భవిష్యత్తుకు ఆశీస్సులు అందించారు.కోల్ బెల్ట్, పారిశ్రామిక ప్రాంతమైన మంచిర్యాల జిల్లాలో వివేకవర్ధిని పీజీ డిగ్రీ కళాశాలలో అత్యుత్తమమైన విద్యతోపాటు విద్యార్థికి ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాన్ని,అత్యుత్తమైన ఉపాధ్యాయులచే అందించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటపాటలతో ఈ సమావేశంలో హుషారెత్తించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యాపకులు సతీష్, రాజేష్ శారీన శ్రీలేఖ సమీర్ చైతన్య రాజేష్ వంశీ, చిరంజీవి పవిత్ర నేహా కీర్తన,తాజ్ బాబా కళాశాల యాజమాన్యం సిబ్బంది విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన అయిత పరంజ్యోతి..



**చేగుంట,ఏప్రిల్ 07(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రానికి చెందిన బక్క శంకర్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రి యల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీవాసులు పుర్ర ఆగం,ఎర్ర యాదగిరి దశరథం, పొట్టి బాబు,ఎర్ర నాగులు మైసయ్య,డప్పు చంద్రయ్య దుర్గ, దశరథ,హమాలీ సంఘ సభ్యులు సోమ వెంకటి, ఎల్లం, సిద్ధిరాములు,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

### ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం..



**ఉప్పల్,ఏప్రిల్ 07(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం,ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా,జంతుశాస్త్ర విభాగాధిపతి డా.ఎ.రవిప్ర సాద్,ఎన్ఎస్ఎస్ పిఓజె.విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు.ప్రిన్సి పాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ...ఆరోగ్యమే మహా భాగ్యమనీ పెరుగి పెనుభారమవుతున్న ఆరోగ్య వ్యయాలపై ఆందోళన వ్యక్తం చేయగా,వైస్ ప్రిన్సిపాల్ మానసిక ఆరోగ్య పరిరక్షణకీ తగు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అకడమిక్ కో- ఆర్డినేటర్ కె.గీత మహిళలు,గర్భస్థ శిశువుల సంక్షేమంపై తగు సూచనలు చేయగా,ఆంగ్ల సహాచార్యులు డా.జి.తిరుపతయ్య యోగా,వ్యాయామ ప్రాధాన్యతని తెలిపారు. విద్యార్థినులు నవ్యశ్రీ సమతుల ఆహారం గురించి, విజయలక్ష్మి విశ్రాంతి - నిద్ర,జీవనశైలి గురించి,ఎండి. సనా వాతావరణ పరిస్థితులు - ఆరోగ్యం అనే అంశంపై ప్రసంగించారు.రాజనీతిశాస్త్ర సహాయాచార్యు లు పి.విజయకుమార్ సకారాత్మక ఆలోచనలు - ఆరోగ్యం అనే అంశం పై ప్రసంగించగా, ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ స్నేహితులు, ఆధ్యాత్మిక ఆలోచనలు-ఆరోగ్య ప్రభావం అనే అంశంపై ప్రసంగించారు.

### బెల్లంపల్లిలో నకిలీ రిజిస్ట్రేషన్లు ఆపాలని ఎంసిపిఐయు ఆధ్వర్యంలో వినతి..



**బెల్లంపల్లి,ఏప్రిల్ 07(సూర్యరేఖ)** నకిలీ రిజిస్ట్రేషన్లు ఆపాలని కమిషనర్ అండ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ కార్యాలయం హైదరాబాద్ కి ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్య దర్శి పసులేటి వెంకటేష్ వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ...బెల్లంపల్లి మున్సిపాలిటీలో సగానికి పైగా వైశాల్యం ప్రభుత్వ భూమి ఉందని, బడావ్యాపారులు,రాజకీయనాయలు నకిలీ పత్రాలు సృష్టించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు.ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.ఇంతకాలం బెల్లంపల్లిలో ఉన్న అధికారులు అందరికీ వినతి పత్రం ఇచ్చిన ఫలితం లేకుంట పోయిందని,అందుకే హైదరాబాద్ దాకా రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇకనైనా అధికారులు బెల్లంపల్లిలో ప్రభుత్వ భూములు ఎవరెవరు ఆక్ర మించుకున్నారో వారి దగ్గర నుండి రికవరీ చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. అధికారులు ఈ విషయంలో తక్షణమే స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని,బీద బలహీన వర్గాలకు ఎవరైతే భూమి లేక బాధపడుతున్నారు. అలాంటి బీదవాళ్లకు ఈ భూములు పంచాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# మల్లికార్జున్ నగర్ లో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**పోలింగ్ బూత్ అధ్యక్షుడు చిలుకానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్**

**ఉప్పల్,ఏప్రిల్ 07 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జుననగర్ పోలింగ్ బూత్ అధ్యక్షుడు చిలుకా నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంగి స్వామి యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు దేవసాని బాలచందర్ ఎగుర వేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. 46వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ తొలినాళ్ల నుండి ఈనాటి వారికి పార్టీ నాయకులు తమ ధన మాన,ప్రాణాలను లెక్కచేయకుండా దేశం కోసం ధర్మం కోసం జాతీయవాదమే తమ లక్ష్యమని పనిచేసి దేశ ఐక్యతకు సమగ్రతకు పెద్దపీట వేసే విధంగా పార్టీ సిద్ధాంతమే ధ్యేయంగా పనిచేశారని తెలియజేశారు. బిజెపి సీనియర్ నాయకుడు దేవసాని బాలచందర్ మాట్లాడుతూ. సుమారు 13 కోట్ల మంది సభ్యత్వం కలిగి ప్రపంచంలోనే ఒక అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ కొనసాగుతుందని అందులో భాగంగానే 2014 నుండి నేటి వరకు గౌరవ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాల తో పాటు, భారతదేశం ఆర్థిక, రక్షణ,విదేశీ వ్యవహారాల రంగాలలో ఎంతో అభివృద్ధి చెందిందని ప్రపంచ దేశాలలో భారత దేశ కీర్తి ప్రతిష్టలను ఇంతకుముందు ఎన్నడూలేని విధంగా సాధించగలిగిందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాల్వంచ విట్టల్,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షులు వల్లపు లావణ్య,డివిజన్ దళిత మోర్చా అధ్యక్షులు దాసరి యాదగిరి,డివిజన్ మైనార్టీ మోర్చా అధ్యక్షులు చోటేమి యా,షామీర్పేట చంద్రయ్య బోడ విద్యాసాగర్,శ్రీనివాస్ రెడ్డి,రామ్ చందర్,వాసు ముత్యాల కృష్ణారెడ్డి,తాటి కంటి కిరణ్, ఏనుగుల కార్తీక్ యాదవ్,జెర్రిపోతుల బాలకిషన్ దర్గా కృష్ణ,సబ్బని సత్యనారాయణ నందకిషోర్, రవీందర్ శ్రీరాములు మదన్ కుమార్ యాదవ్,ఓర్స్ రాజేష్ శ్రీరామ్,గోవింద్ రెడ్డి అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం







**ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు...**

**నిజాంపేట,ఏప్రిల్7(సూర్యరేఖ)** దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే వడ్లను విక్రయించాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఈమేరకు నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. గతంలో సన్నవరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత మాదే అన్నారు. 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేయని అభివృద్ధి ఏడాదిలోనే చేసి చూపించామన్నారు. రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం విక్రయించాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, బ్రిగేడు ధాన్యానికి 2300 మద్దతు ధర కేటాయించడం జరిగిందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఇన్చార్జ్ తహసిల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి,మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఏపీఎం రాములు,తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, ముత్యాల సత్యనారాయణ రెడ్డి, తాజామాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,భాస్కర్ గౌడ్,ముత్యం రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శేఖర్ పంజా మహేందర్,నసీరుద్దీన్,వెంకటేష్ గౌడ్ లింగం గౌడ్ బాజా రమేష్ రామచంద్రనాయక్, వినోద్ నాయక్ మోహన్ రెడ్డి,కాస రాజేశం, గ్రామ కార్యదర్శి ప్రేమ,సీసీ లక్ష్మి, జ్యోతి,ఏఈఓ మౌనిక,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు..





**పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,మక్తల్ ప్రభారి రాష్ట్ర మాజీ యువమోర్చా కార్యదర్శి బొక్క బాల్ రెడ్డి,లు**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 07** భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు జి.బాబురావు ఆధ్వర్యంలో బీజేపీ 45వ వ్యవస్థాపక దినోత్సవ జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,మక్తల్ ప్రభారి రాష్ట్ర మాజీ యువమోర్చా కార్యదర్శి బొక్క బాల్ రెడ్డి,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు నేషన్ ఫస్ట్,పార్టీ సెకండ్,సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో ముందుకు వెళ్తూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా పనిచేస్తూ,పార్టీ 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై,నేడు 15 రాష్ట్రాలలో అధికారంలో ఉన్నామంటే,కోట్లలాది మంది కార్యకర్తల నిబద్ధత, జాతీయభావం కారణంగా పార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు కార్యకర్తలందరినీ స్మరణ చేసుకుంటూ కార్యకర్తలందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుద్వేల్, రాజేంద్రనగర్ అంబెడ్కర్ చౌరస్తాలో బీజేపీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నరాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు కోరని సదానందం,డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ,కోరని క్రాంతి,రాఘవేంద్ర చారి,రాపర్తి రాకేష్ గౌడ్, డి.రాజ్ కుమార్ యాదవ్,బెక్కం గోపాల్ శేఖర్ గౌడ్,సాయికుమార్,తొండుపల్లి మల్లేష్ డి.శ్రీధర్ యాదవ్, రఘుమారెడ్డి సరితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న మాలధారణ స్వాములకు భిక్ష..





**మందమర్రి,ఏప్రిల్ 07(సూర్యరేఖ)** పట్టణంలోని పాలచెట్టు ఏరియాలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో హనుమాన్ మాలధారణ స్వాములకు చెప్పాల రమేష్ -జ్యోతి దంపతులు పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆర్కే ఓసి ఐఎన్టియూసి ఫిట్ సెక్రెటరీ చెప్పాల రమేష్ -జ్యోతి దంపతుల 31 వ పెళ్లి రోజును పురస్కరించుకుని హనుమాన్ స్వాములకు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకముందు ఆలయంలో ఆలయ పూజారులు కృష్ణకాంతాచార్యులు, శ్రీకాంతాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది హనుమాన్ స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ డివిజన్ లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..




**ఉప్పల్,ఏప్రిల్ 07 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ ఆదేశాల మేరకు పి. రామ్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో చిలుకానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ మాజీ కౌన్సిలర్ గొంగులూరి శ్రీనివాస్ శర్మ,పుప్పాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పార్టీని మరింత బలోపేతం చేస్తామని ప్రతి కార్యకర్తకు అండగా నిలబడి వారిని ఉత్తేజ పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలుకుల యాదగిరి పురుషోత్తం రెడ్డి, అశోక్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,సురేందర్ గుప్తా,శ్రీకాంత్, మల్లారెడ్డి పాండు బిక్షపతి,రాజు,రామిరెడ్డి,ఆది, స్టాలిన్, రాజేష్, వంశీ. దీపక్, ఉపేందర్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో పల్లె దవఖాన..



**నిజాంపేట,ఏప్రిల్07(సూర్యరేఖ)** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడ్డ పల్లె దవఖానలో వైద్య సేవలు ప్రారంభమయ్యాయని డాక్టర్ సాయికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో వైద్య సేవల కోసం రామాయంపేట సిద్దిపేట దుబ్బాక వెళ్లే పరిస్థితి ఉండేదని ఇటీవల ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో పల్లె దవఖానను ప్రారంభించడం జరిగిందని,గ్రామంలో గ్రామ ప్రజలు ఆరోగ్యరీత్యా అందుబాటులో పల్లె దవఖాన సేవలు ప్రారంభమయ్యాయని ఇట్టి సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో గ్రామ ప్రజల కోసం హాస్పిటల్ కు సహకరించిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బాలమణి,అనురాధ,ఆశ వర్కర్లు బండారి అనిత,బండారి లక్ష్మి,కొమ్మట బాలమణి,కాంగ్రెస్ నాయకులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,కాకి రాజయ్య,రమావత్ రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిజాంపేటలో కరెంటు అంతరాయం




**నిజాంపేట,ఏప్రిల్07(సూర్యరేఖ)** నిజాంపేట మండల కేంద్రంలో నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిజాంపేట మండల కేంద్రంలో రోడ్డు పక్కన ఉన్నటువంటి స్తంభాల మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని,దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




**రామయంపేట,ఏప్రిల్07(సూర్యరేఖ)** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి డాక్టర్ హరిప్రియ మాట్లాడుతూ..ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించు కొని రామాయంపేట మండల ప్రజలు ఇంటి పరిసరాలలో ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని తెలిపారు.గ్రామాలలో ఎలాంటి అపరిశు భ్రతకు చోటు ఇవ్వకుండా అనారోగ్యాల భారీన పడకుండా ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు.ఆరోగ్యకరమైన జీవన శైలి పై గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ హరిప్రియ,సిహెచ్ఓ కొండయ్య,హెచ్ఈఓ రామారావు ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక మైన నిర్ణయం షబ్బీర్ అలీ



**కామారెడ్డి,ఏప్రిల్07(సూర్య రేఖ)** సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు.ఆయన సోమవారం మాచారెడ్డి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా పేదలకు అందించే ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.సన్న బియ్యం లబిద్దారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.తాను పుట్టిన గ్రామంలో దళితుని ఇంట్లో అన్నం తింటుంటే నా సంతింట్లో తింటున్నట్టు అనిపిస్తుందని తెలిపారు.సన్న బియ్యం పంపిణీతో పేదవాడి కుటుంబం ఆనందంతో ఉన్నారని ఆయన అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం చేరేలా చర్యలు తీసుకోవాలని డీలర్ కానీ,అధికారులు కానీ ఏమైనా అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని షబ్బీర్ అలీ హెచ్చరించారు.అనంతరం మాచారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీలు వద్ద కొనుగోలు కేంద్రాన్ని షబ్బీర్ అలీ ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు వినియోగించుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. మాచారెడ్డి మండల కేంద్రంలో జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ ప్రచారం కార్యక్రమాన్ని ప్రారంభించారు.మాచారెడ్డి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టి ప్రజలతో ముఖాముఖి అయ్యారు. అనంతరం కార్యకర్తలతో ప్రమాణం చేయించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు ఇలియాస్ అలీ,కాంగ్రెస్ పార్టీ మాచారెడ్డి మండల అధ్యక్షులు నవ్ సి లాల్ నాయక్,రమేష్ గౌడ్ తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**రామాయంపేట,ఏప్రిల్07(సూర్య రేఖ)** రామాయంపేట మండలం కాట్రియా ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గ్రామంలోని రేషన్ షాపులో మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్మరి రమేష్ చారి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ధనవంతుడు తింటున్నట్టుగానే ప్రతి పేదవాడు కూడా నాణ్యమైన సన్న బియ్యం తినాలనే మంచి ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ యాదగిరి,ద్యాగల సిద్దరాములు,కాట్రియాల సిద్దరాములు,గడీల నగేష్ ధ్యాగల రాజు,కాట్రియాల రాజు కుమార్, బాలయ్య, నరేష్, నర్సింలు మంగ్య నాయక్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతోమేలు చేస్తుంది

**కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్**



**చేగుంట,ఏప్రిల్07(సూర్య రేఖ)** బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కొరకు రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ శ్రీకారం చుట్టిందని అన్నారు. సోమవారం చేగుంట మండల కేంద్రమైన పొలంపల్లిలో కొబ్బరికాయ కొట్టి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ కొండి మల్లేష్,కొండి శ్రీనివాస్,గ్రామ అధ్యక్షులు కర్ర స్వామి,ఉపాధ్యక్షులు కొండి మల్లేష్ చంద్రశేఖర్ గౌడ్ సురేష్, నరేష్ చౌడం నర్సిములు స్వామి రాజు యాదగిరి,చిన్న స్వామి అంజి రమేష్ సత్యనా రాయణ,దుర్గయ్య,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన జై సేహగల్



**రామాయంపేట,ఏప్రిల్07(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల గత వర్షాకాలంలో పూర్తిగా శిథిలావస్థకు చేరి పై పెచ్చులు ఊడిపడి స్లాబ్ జల్లులు కురవడంతో విద్యార్థులు పాఠశాలలో చదువుకోలేని పరిస్థితి ఏర్పడింది.ఈ విషయమై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెంటనే స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సేహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 27 లక్షలతో పురాతన బీసీ హాస్టల్ లో అన్ని హంగులతో నూతనంగా పాఠశాల పున నిర్మాణం పనులు చేపట్టారు.ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని సేహగల్ ఫౌండేషన్ సంస్థ ఛైర్మన్ జై సేహగల్ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ శ్రీనివాస్,జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.నాగమణి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ చైర్మన్ నివాసంలో హనుమాన్ హెూమం..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,ఏప్రిల్ 07 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కేంద్రం మాజీ మున్సిపల్ చైర్మన్ గాజుల మహేష్ గౌడ్ నివాసంలో సోమవారం రుద్రా సహిత హనుమాన్ హెూమం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో హనుమాన్ దీక్షకులు పాల్గొన్నారు. వీరితోపాటు బిజెపి జిల్లా మాజి అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘునాథ్,మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్,వెంకటకృష్ణ,గాజుల రాజేష్, న్యాయవాది వేణుగోపాల్,మెట్టపల్లి జయరాం రావు తదితరులు మాల ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

**ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జ్ వెల్దుర్తి వెంకటేష్ గౌడ్..**



**నిజాంపేట,ఏప్రిల్ 07(సూర్యరేఖ)**రాజీవ్ యువ వికాస్ పథకాన్ని యువకులు సద్వినియం చేసుకోవాలని ఎంఎస్ఎస్ఓ నిజాంపేటమండల ఇన్చార్జ్ వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఈనెల 14 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించడం జరిగిందని. నిరుద్యోగుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఇట్టి అవకాశాన్ని నిజాంపేట మండలంలోని యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నిజాంపేట నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజేష్




**నిజాంపేట,ఏప్రిల్07(సూర్యరేఖ)** నిజాంపేట మండల నూతన ఎస్సైగా రాజేష్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.గతంలో కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలో ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై నిజాంపేటకు వచ్చారు. నిజాంపేట మండలంలో విధులు నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డి,మెదక్ ఎస్పీ ఆఫీసుకు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలోని ప్రజలు శాంతి భద్రత నియమాలు పాటించాలన్నారు.

## గంగమ్మ యంత్ర ప్రతిష్ట కళ్యాణ మహెూత్సవానికి ఆహ్వానం



**నిజాంపేట,ఏప్రిల్07 (సూర్య రేఖ)** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గంగపుత్ర ఆరాధ్య దైవమైన టువంటి గంగాభవాని యంత్రప్రతిష్ట కళ్యాణ మహెూత్సవానికి హాజ రుకావాలని సోమవారం తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికి ఆహ్వాన పత్రికను అందించారు.ఈ కార్యక్రమంలో చల్మెడ గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపయోగపడే విధంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి





**మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ**

**రాజేంద్రనగర్,ఏప్రిల్07(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ కురుమ అన్నారు. కాటేదాన్ చౌరస్తాలో గల ఫుటోవర్ బ్రిడ్జి నిరుపయోగంగా మారిందని,ప్రజలకు వినియోగపడే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాటేదాన్‌లోని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. కాటేదాన్ స్వప్న టాకీస్ దగ్గర యూటర్న్ ఉన్న చోట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిరుపయోగకరంగా ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ దేనికి పనికి రాకుండా నిర్మించారన్నారు.హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఆగమేఘాల మీద స్వయంగా వచ్చి ప్రారంభించారని,ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ అసాంఘిక శక్తులకు నిలయంగా మారిందని వివరించారు.తాగుబోతులకు అడ్డగా మారిందని కోట్ల రూపాయల కార్పొరేషన్ నిధులతో నిర్మించిన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్రజాధనాన్ని వృధాగా చేశారన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోనే నివాసముంటున్న కార్పొరేటర్,ఎమ్మెల్యేని ఉన్నత అధికారులు అవగాహన లేకుండా వేశారన్నారు. ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి జిల్లా పరిషత్ హైస్కూల్ మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ ముందు వేసినట్లయితే మరి చదువుకున్న పిల్లలకు పాదాచారులకు ఉపయోగకరంగా ఉండేదని అక్కడ కొంత మంది యాక్సిడెంట్ కారణంగా ప్రాణాలు విడిచి చనిపోవడం జరిగిందని తెలిపారు.మరికొందరు వైకల్యం పాలైనట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సాయిబాబా నగర్ మార్కండేయనగర్ బాబుల రెడ్డినగర్ మైలార్ దేవ్ పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వేస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కురుమ,రాము యాదవ్ రమేష్ ముదిరాజ్,మైసిరెడ్డి,రాఘవేందర్ యాదవ్ ఎల్ రాజు అరుణ్ ముదిరాజ్ రాజు ఉప్పల్ శ్రీను సురేష్ ముదిరాజ్ వెంకటరమణ భగవాన్ దాస్, బాలరాజ్ యాదవ్ అశోక్ కుమార్ కార్తీక్ ముదిరాజ్ క్రాంతి రాజ్ కుమార్ సునీల్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతి పేరుతో హద్దు రాళ్ళు తొలగించి ఫెన్సింగ్

## స్నేహితుని కోసం మాజీ సర్పంచ్ భర్త నిర్వాకం న్యాయం చేయాలని ప్రజావాణిలో వృద్ధ బాధితురాలు ఫిర్యాదు



**మందమర్రి,ఏప్రిల్07(సూర్య రేఖ)** మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త ఫిరోజ్,తుర్కపల్లి గ్రామానికి చెందిన ఆవుల రమేష్ లు మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో గల తన సొంత భూమిలోకి చొరబడి ట్రాక్టర్ తో దున్ని,తన హద్దు రాళ్ళను తొలగించి, భూమిని కబ్జా చేసి హద్దులు దాటి ఫెన్సింగ్ వేసిన వారిపై చర్యలు చేపట్టి, కబ్జారాయుళ్ల చెర నుండి విముక్తి కలిగించి న్యాయం చేయాలని వేడుకుంటూ సోమవారం ప్రజావాణిలో మండల తహసీల్దార్ సతీష్ కుమార్ కు బాధిత వృద్ధురాలు దరఖాస్తు సమర్పించింది.ఈ సందర్భంగా బాధితురాలు మంద పద్మ తెలిపిన వివరాల ప్రకారం..గత 25 ఏళ్ల క్రితం ఆ భూమిని తన భర్త దివంగత మంద వీరేశం గౌడ్ కొనుగోలు చేశాడని అందులో నివాసం ఏర్పాటు చేసుకుని తన కూతురు అల్లుడు మనవరాలు నివాసం ఉండేవారని,దురదృష్టవశాత్తు పెద్ద అల్లుడు కూతురు మృతి చెందడంతో ఒంటరైన మనుమరాలు ఇల్లు కాలి చేసి అమ్మమ్మ, చిన్నమ్మల సంరక్షణలో పెరిగిందని,ఇల్లు ఖాళీగా ఉండటంతో ఇదే అదునుగా భావించిన తుర్కపల్లి గ్రామానికి చెందిన ఆవుల రమేష్ తమ ఇల్లును సైతం తన పేరు మీదకు పట్టా చేపించుకున్నాడని,విషయం తెలిసిన గ్రామ పెద్ద మనుషులు మందలించడంతో మరలా పట్టా చేయాలంటే కొంత నగదును ముట్ట చెప్పాలని ఆవుల రమేష్ డిమాండ్ చేశాడని,గత్యంతరం లేక కొంత నగదును ముట్టజెప్పి మరల ఆవుల రమేష్ నుండి 13 సంవత్సరముల క్రితం మనుమరాలు మైనర్ కావడంతో వృద్ధురాలైన నా (మంద పద్మ) పేరు పట్టా చేసుకున్నామని తెలిపింది.ఆ భూమిని మనుమరాలి పెళ్లికి కట్నంగా ఇచ్చి వివాహం చేశామని తెలిపింది. అప్పుడు అమ్మి ఇప్పుడు మరల సమస్యను సృష్టించిన ఆవుల రమేష్ పై,హద్దులు చెరిపేసి అతనికి సహకరించిన మాజీ సర్పంచ్ భర్త ఫిరోజ్ పై,కొనుగోలు చేసి తన స్థలాన్ని ఆక్రమించిన ఆవుల బక్కయ్యలపై చట్టపరమైన చర్యలు చేపట్టి,తన భూమి హద్దులను సరి చేయాలని అధికారులను వేడుకుంది.

**సమస్యకు కారకుడైన సారంగపల్లి గ్రామ మాజీ సర్పంచ్ భర్త ఫిరోజ్ ఘనకార్యం**

గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన పథకాన్ని పల్లె ప్రగతి పథకాన్ని పక్క ద్రోవ పట్టించాడు. సారంగపల్లి మాజీ సర్పంచ్ భర్త (ఫిరోజ్). పల్లెసీమల రూపురేఖలను మార్చాలని,గ్రామ ప్రజల సంక్షేమం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన పల్లె ప్రగతి పథకాన్ని ప్రజలకు చేరువ చేయకుండా సర్పంచ్ పదవిని అడ్డ పెట్టుకొని ప్రభుత్వ,గ్రామ ప్రజల సొమ్ముతో తన స్నేహితుని భూమిలో ట్రాక్టర్ తో చదును చేశాడు.పల్లె ప్రగతి పథకంలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా రోడ్డుకు అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలు,ముళ్ల చెట్లను తొలగించాల్సి ఉండగా రోడ్డుకు దూరంగా ఉన్న భూమిలోకి చొచ్చుకుని వెళ్లి హద్దులను చెరిపి వృద్ధురాలికి సమస్య సృష్టించాడు.చదును చేసే క్రమంలో వృద్ధురాలికి చెందిన పక్కన గల సర్వే నంబరు 205 లో మూడున్నర గంటలకు సంబంధించిన భూమి సరిహద్దులను తొలగించాడు.గ్రామ ప్రజల బాగోగులు చూస్తాడని గెలిపిస్తే వృద్ధురాలికి సమస్య తెచ్చిపెట్టాడు.ఇదే అవకాశాన్ని అదునుగా భావించిన అతని స్నేహితుడు ఆవుల రమేష్ హద్దులు దాటి ఫెన్సింగ్ వేశాడు.వెంటనే ఆవుల బక్కయ్య అనే వ్యక్తికి అదే సర్వే నెంబరులో ఆవుల రమేష్ అమ్మకం జరిపి డబ్బులు ముట్టడంతో సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నాడు.ఈ విషయమై న్యాయం చేయాలని గత సంవత్సరం పోలీసులకు ప్రజావాణిలో దరఖాస్తు చేసినప్పటికీ మాజీ సర్పంచ్ కు అధికారులకు మంచి సాన్నిహిత్యం ఉండటంతో కేసును నీరు గార్చారని ఆరోపించింది.ఇప్పటికైనా ఈ విషయంపై జిల్లా కలెక్టర్,రెవెన్యూ అధికారులు, పోలీసు ఉన్నత అధికారులు వృద్ధురాలికి న్యాయం చేయాలని కోరుకుంది.ఈ ప్రజావాణి కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ కుమార్ తో పాటు పట్టణ ఎస్సై రాజశేఖర్,రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని రైలు క్రింద పడి వ్యక్తి ఆత్మహత్య



**రామాయంపేట,ఏప్రిల్07(సూర్యరేఖ)** మెదక్ జిల్లాలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ప్లాట్ ఫామ్ నెంబర్ వడియారం-మిర్జాపల్లి రైల్వే స్టేషన్ల మధ్య ఏదో గుర్తు తెలియని కారణం చేత ఏదో గుర్తు తెలియని రైలు క్రిందపడి ఆత్మహత్య చేసుకుని వ్యక్తి మరణించినట్లు తెలిపారు.మృతుని శవం వెజెన్ బ్లాక్ కలర్ షోల్డర్ బనియన్,రెడ్ కలర్ హాఫ్ అండర్ వేర్ లైన్ బ్లాక్ కలర్ నైట్ ప్యాంటు ధరించి ఉన్నాడని పేర్కొన్నారు.మృతుడి ఎడమ చేతికి స్టీడ్ కడెం కలదని తెలిపారు.మృతుని చాతిపై కుడి వైపున పుట్టు మచ్చ ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ మేరకు కామారెడ్డి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## ఈ నెల 27 వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని,ఏప్రిల్07(సూర్యరేఖ)** గోదావరిఖనిలో జరిగిన ప్రెస్ మీట్ లో పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రామగుండము మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27 వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ వేడుకలలో భారీ బహిరంగ సభలో పార్టీ శ్రేణులు,కార్యాకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు కలకలం



**కామారెడ్డి,ఏప్రిల్07(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లాలోని నసురుల్లాబాద్ మండలంలోని దొరికి గ్రామంలో అనేకమంది కల్తీకల్లు తాగి అనారోగ్యం పాలయ్యారు.వీరిలో 15 మందికి సీరియస్ ఉండడంతో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు.చికిత్స పొందుతున్న వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలియజేశారు.గ్రామంలోని బాధితులంతా మతిమితం కోల్పోయినట్లు వింతగా ప్రవర్తిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.సమాచారం అందుకున్న అధికారులు,పోలీసులు గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కల్తీకల్లు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటాడుతున్నారు.కామారెడ్డి రూరల్ గ్రామాలలో మోతాదుకి మించి అల్ఫాజూలం కల్పి కల్తీకల్లు అమ్ముతున్నారు.వారం రోజుల క్రితం అల్పాజోలం పోలీసులు పట్టుకున్న సంగతి తెలిసిందే.ఇప్పటికైనా సంబంధిత శాఖ చొరవ తీసుకొని కల్తీ కల్లు అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని,జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# బెల్లంపల్లి టిఎన్ టియుసి కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం







**బెల్లంపల్లి,ఏప్రిల్ 07(సూర్యరేఖ)** బెల్లంపల్లి తెలుగుదేశం పార్టీ దాని అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికుల సదస్సు మంగళవారం ఉదయం 10 గంటలకు బాగ్ లింగంపల్లిలో ఉన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగును ఈ సదస్సుకు అన్ని కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని టిమనీ రామ్ సింగ్ తెలిపారు.ఈ సదస్సు ముఖ్య ఏజెండా అసంఘటిత కార్మికుల కనీస వేతనాలను వెంటనే సవరించాలని ఈపీఎఫ్ పెన్షన్ వెంటనే రూ.10వేలు పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి పెండింగ్లో ఉన్న జీవో నెంబర్లు 21,22,23,24 ,25 లను గెజిట్లో ముద్రించి ప్రకటించాలని కార్మిక సమస్యల పరిష్కారం కొరకు చర్చ ఈ సదస్సులో పైన చెప్పిన అన్ని అంశాలు ఉంటాయి. కావున టిఎన్ టియుసి దాని అనుబంధ కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కు చెందిన అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన భవన్లో హాజరై విజయవంతం చేయాలని టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టీ.మణిరాంసింగ్ తెలిపారు.ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ నాయకులు టి.మునిరాంసింగ్ ప్రధాన కార్యదర్శి గద్దల నారాయణ ఉపాధ్యక్షులు ఓ. జీవరత్నం బొల్లు మల్లయ్య ఎం.నవీన్, ఏ.రమేష్, ఎండి పాషా,సిహెచ్. రమేష్, పి.యాదగిరి,భూపెల్లి కొమరయ్య, బి.సత్యనారాయణ మాదాసి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన నెమలి అనిల్ కుమార్







**మల్లాపూర్,ఏప్రిల్ 07(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ లోని నాగలక్ష్మినగర్ కాలనీలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోయలకొండ రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు,ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ...వేసవికాలంలో ఎండ తీవ్రత ఒక్కసారిగా పెరగడం వలన అనేక అవసరాలకు బయటికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందుల పడుతూ ఉంటారని,వారి ఇక్కట్లను గుర్తించి జన సంచార ప్రాంతాల్లో వారి దాహం తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాడం చాలా అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ అడ్వైసర్ పీజీ.సుదర్శన్,మల్లాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బండి సంపత్ గౌడ్, మల్లాపూర్ డివిజన్ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు బాతరాజు రాహుల్,మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మైథిలీ, రింకు,మల్లాపూర్ డివిజన్ ఎన్ఎస్ యుఐ ఎన్ఎస్ యుఐ ఉపాధ్యక్షుల సాయి తేజ, నవీన్, యాసీన్, నాయుడు సాయిరామ్ గౌడ్, సాయిరెడ్డి, సూరజ్, సాయి అజామ్,ఉపేందర్, సందీప్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సీతారామచంద్ర స్వాముల వారి ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్,ఏప్రిల్ 07(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో నిర్వహించిన సీతారామచంద్ర స్వామి కళ్యాణం అనంతరం ఆదివారం రాత్రి ఊరేగింపు కార్యక్రమంలో కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సుమారు 10 కాలనీల మీదుగా తాళమేళాలతో డప్పు వాయిద్యాలతో, కోలాటాల మధ్య,ఎంతో కులాహలంగా ఊరేగింపు కొనసాగింది.గుర్రపు బగ్గిలో సాయిబాబా పల్లకిలో సీతారామచంద్ర స్వాముల వారిని ఊరేగింపు ఎంతో అంగరంగ వైభవంగా ఊరేగింపు వైభవోపేతంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మధుకర్ రెడ్డి, గుడి కమిటీ సభ్యులు మాణిక్ ప్రభు, వేణుగోపాల్,రత్నవేలు,భాస్కర్ రెడ్డి,వారి కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వర్సిటీ భూముల వేలం యోచనను తక్షణమే విరమించుకోవాలి

**మల్లాపూర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశవరం ఆంజనేయులు**

**అవసరమైతే రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తాం**



**ఉప్పల్,ఏప్రిల్07(సూర్యరేఖ)** 'రాష్ట్రం అప్పులపాలైంది.ఆదాయ వనరులు తగ్గిపోయాయి.అందుకు విద్యాలయాల భూములు వేలం వేస్తామంటే ఊరుకునేది లేదు.హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలం యోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి' అని మల్లాపూర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశవరం ఆంజనేయులు డిమాండ్ చేశారు.ఈ విషయమై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. భూముల వేలంపై కాంగ్రెస్ పార్టీలోని మంత్రులు ఎమ్మెల్యేల్లో సైతం వ్యతి రేకత ఉందని చెప్పారు.హెచ్సీయూ అధీనంలో ఉన్న భూములను అన్యాక్రాంతం కాకుండా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాడతామన్నారు.వేలంలో రియల్టర్లు పాల్గొనవద్దని,రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం వస్తుందని,ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్సీయూ భూముల వేలం నిలిపి వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.భూములను వేలం వేస్తే ప్రజా తిరుగుబాటు తప్పదని పేర్కొన్నారు.

## బీరప్ప గడ్డ-2,శ్రీనగర్ కాలనీ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి..

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీరప్ప గడ్డ -2 అసోసియేషన్ కోశాధికారి బెల్లం పెద్ద స్వామి**




**ఉప్పల్,ఏప్రిల్ 07 (సూర్యరేఖ)**బీరప్ప గడ్డ ఫేజ్ -2 కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ అలా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బీరప్ప గడ్డ పేస్- 2 వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి బెల్లం పెద్ద స్వామి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా బీరప్ప గడ్డ నుంచి శ్రీనగర్ కాలనీ మీదుగా వెళుతున్న ఓపెన్ నాలా పూర్తిగా కూడుకుపోయి డ్రైనేజీ నీరంతా రోడ్డుపై ప్రవహించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఫిర్యాదు చేయగా ఓపెన్ నాలను అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి కలిపారు. ప్రస్తుతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓపెన్ రెండు డ్రైనేజీలు ఓవర్ ఫ్లో అవడం వల్ల డ్రైనేజీ నీరంతా కాలనీ ప్రధాన రోడ్డుపై పారుతూ అనునిత్యం ఇబ్బందులు పాలవుతున్నా మని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.పిల్లలు,కుటుంబ సభ్యులు ఇళ్లల్లోకి వెళ్లాలంటే అనునిత్యం నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ ఓవర్ ఫ్లో అయిన ప్రతిసారి సిబ్బంది వచ్చి క్లీన్ చేస్తున్న సమస్య పరిష్కారం కావడం లేదని అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు దృష్టి సారించి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పెద్ద స్వామి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ గేయ రచయిత,గాయకులు, సుద్దాల అశోక్ తేజ పాల్గొని కమిషనర్ కు సమస్యను వివరించారు.

## జై బాపు..జై భీమ్..జై సంవిధాన్..ను విజయవంతం చేయాలి

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ నీలయ్య**



**మందమర్రి,ఏప్రిల్07(సూర్య రేఖ)** మందమర్రి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న జై బాపు..జై భీమ్..జై సంవిధాన్. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ నీలయ్య కోరారు.ఏఐసీసీ పీసీసీ పిలుపు మేరకు మండలంలోని శంకర్ పల్లి గ్రామ శివారులో మండలంలోని అన్ని గ్రామాల నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బానోత్ నీలయ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందని,మండలంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్,సీనియర్ నాయకులు కడారి జీవన్ కుమార్,మాజీ సర్పంచులు ఒడ్నాల కొమురయ్య,ఆసంపల్లి రాజయ్య,పెద్దపెల్లి చంద్రకళ, సుంకరి నంబయ్య,తిరుపతి రెడ్డి,పెంచాల రాయలింగు కొట్టే సంపత్ కుమార్ పటేల్,ఆకుల అంజి,సంతోష్, బచ్చలి రాములు,గుమాస మల్లేష్, మరాఠి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవం





పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్,కార్పొరేషన్ బండారు శ్రీవాణి వెంకట్రావు

**రామంతపూర్,ఏప్రిల్ 07 (సూర్యరేఖ)** ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని (స్థాపన దివస్) సోమవారం రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఉప్పల్ మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నివాసం వద్ద జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రపంచం లోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతాపార్టీ సాధారణ కార్యకర్త నుంచి కుటుంబ పాలన లేకుండా ఒక ప్రధాని స్థాయి వరకు తీసుకుపోగల సత్తా భారతీయ జనతా పార్టీకి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వరరావు నందకిషోర్ యాదవ్,రేవు నరసింహ తాళ్ల బాలకృష్ణ మాణిక్యం కుమారస్వామి,షాగా రవి, మోహన్ కృష్ణ,సౌల శ్రీనివాస్,వెంపటి శీను,వల్లభ జగన్, లింగం,పిల్లి శ్రీనివాస్ యాదవ్,బొడ్డుపల్లి శీను బొడ్డుపల్లి ముత్తి,ప్రభాకర్ రెడ్డి,బొడ్డుపల్లి భీమ్ శైలేందర్, సుధాకర్, నారాయణదాసు తంబల్ రవి, దయాకర్ రెడ్డి,పర్వతాలు,వెంపటి రాము,ధీరజ్, బద్రి, వేముల తిరుపతయ్య మహేశ్వర్ రెడ్డి, రాములు,మహిళా తాళ్ల మంగ, శీలం సుధా,స్వర్ణ షిండే,వీణ,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్






**ఉప్పల్,ఏప్రిల్ 07(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ ఉప్పల్ ఆచార్య వేదసింధు ఆధ్వర్యంలో పిస్తా హౌస్ చౌరస్తాలో సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...మహర్షి దయానంద సరస్వతి 200 వ జయంతి,150 వ ఆర్య సమాజ్ స్థాపన సంవత్సర సందర్భంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలుపుతూ ప్రతి సంవత్సరం ప్రజల దాహార్తిని తీర్చడానికి ముందుండి ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్న ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ వారిని అభినందిస్తున్నారు.పేద ప్రజల ఆకలి దాహార్తిని సంపన్నులు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పేద ప్రజలకు సహకరించాలని ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగ్యసములు కావాలని సూచించారు.ప్రారంభం రోజు సుమారు 1000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, ముద్ధం శ్రీనివాస్ యాదవ్ మహమూద్ వేణుగోపాల్ రెడ్డి,ఫోటో బాలు,శ్యామ్ తపస్య ఫౌండేషన్ సభ్యులు మహేందర్,ఇపకాయల నరసయ్య,సత్యవతి, దాతలు జివిస్ ఎన్ మూర్తి, సకినాల ప్రకాష్, విజయ్ కుమార్,పద్మ విట్టల్ శివ నారాయణ తదితరులు, పాల్గొన్నారు.


# ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరణ

## –జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్



**మెదక్,ఎప్రిల్07(సూర్య రేఖ)** ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్సై,సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేశారు.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ తెలిపారు.ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలిపారు.

## శ్రీ సీతారాముల కల్యాణోత్సవాలకు హాజరైన ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ దంపతులు



**హబ్సిగూడ,ఏప్రిల్07(సూర్య రేఖ)** హబ్సిగూడ డివిజన్ లో శ్రీ రామనవమిని పురస్కరించుకొని ఆదివారం జరిగిన సీతారాముల కల్యాణోత్సవాలకు,ఆదివారం సాయంత్రం ఊరేగింపు కార్యక్రమాల్లో ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ సతీమణి ఆకారపు శరణ్య రాణి హాజరయ్యారు.హబ్సిగూడ డివిజన్ ఆలయాలు,కాలనీలలో వైభవంగా జరిగిన స్వామివారి కల్యాణోత్సవంలో అరుణ్ పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.హబ్సిగూడ డివిజన్‌లోని రాంరెడ్డినగర్,శ్రీనివాసపురం,హబ్సిగూడ ఎన్జీఆర్ఐ,హబ్సిగూడ పిఎన్ టి కాలనీ ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి స్వామి వారికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ దంపతులను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కాలనీ వాసలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలి

జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు



**కామారెడ్డి,ఏప్రిల్07(సూర్యరేఖ)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లాలో బలంగా ఉందని ప్రతి కార్యకర్త దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్నారని ఆయన అన్నారు.అమలు కానీ హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజలకు మొండి చేయి చూపిందని ఆయన అన్నారు.భారతీయ జనతా పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం భారతదేశానికి సుపరిపాలన అందిస్తుందని నీలం చిన్న రాజులు పేర్కొన్నారు.ప్రతి రేషన్ షాప్ లో నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని ఆయన అన్నారు.

## ప్రజల రక్షణ కొరకే కమ్యూనిటీ పోలీసింగ్



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఏప్రిల్07(సూర్యరేఖ)** మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కాలనీలో సోమవారం సైబర్ క్రైమ్ సీఐ ప్రమోద్ రావు ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజల రక్షణ కొరకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పట్టణంలోని ప్రతి వాడలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు.సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని,గాంజా,డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని,ఎవరి జీవితం వారి చేతిలోనే ఉంటుంది,కాబట్టి మత్తు పదార్థాలకు అలవాటు పడి తల్లిదండ్రులకు భారం కావద్దని ఆయన సలహా ఇచ్చారు.దొంగతనాలు, గాంజా,డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాలలో పోలీసులకు చిక్కి కటకటాల పాలై తమ తల్లిదండ్రులకు కుటుంబాల పరువు తీయకూడదని సైబర్ క్రైమ్ పట్టణ సీఐ ప్రమోద్ రావు సూచించారు.

# జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి










## సినీ నటులు బాలిరెడ్డి పృథ్వీరాజ్



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 07** సమాజానికి మేలు చేయడానికి ఎంతటి కష్టమైన భయపడకుండ ముందుకు సాగుతు విధి నిర్వాహణ లో ముందుండి పనిచేసే వారు జర్నలిస్టులు అని సినీ నటుడు బాలిరెడ్డి పృథ్వీరాజ్ అన్నారు.ఫ్రెండ్స్ క్రికెట్ అసోసియేషన్ పేరుతో రాజేంద్రనగర్ జర్నలిస్టులు సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్లో క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు.జర్నలిస్టు కుటుంబ సభ్యులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు.వారందరికి సినీ నటులు బాలిరెడ్డి పృద్వీరాజ్ తో పాటు సీనియర్ పాత్రికేయులు మ్యాడం మదుసూదన్, మురళీధర్ అమర్నాథ్,లు బహుమతులు అందజేశారు. మహిళలకు చీరలను బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మ్యాడం మదుసూదన్, మురళీధర్ అమర్నాథ్,లు మాట్లాడుతూ. జర్నలిస్టులు రాసే ప్రతి వార్త సమాజానికి ఉపయోగపడేవిధంగా ఉండాలన్నారు. జర్నలిస్టులు సమాజానికి జవాబుదారిగా ఉండాలని సూచించారు.పోటీల సందర్భంగా సినీ నటులు, కోర్టు సినిమాలో నటించిన శుభోదయం సుబ్బారావు (రాజశేఖర్) రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, రాజేంద్రనగర్ అత్తాపూర్ ఇన్స్ పెక్టర్లు క్యాస్ట్రో నాగేశ్వర్ రావు లుక్రికెట్ మ్యూజికల్ చైర్స్ పోటీలను సీనియర్ పాత్రికేయులు మ్యాడం మధుసూదన్,మురళీధర్ అమర్నాథ్ లతో కలసి ప్రారంభించారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితారెడ్డి తో పాటు సీనియర్ పాత్రికేయులు బచ్చు అంజయ్య గుప్తా, ఏపీ చారి,మేకల దామోదర్ రెడ్డి ఎ.భీమయ్య. ఎం.బాలసు బ్రమణ్యం బుడిగెల బాబురావు ఎం.ప్రేంరాజ్లు పాల్గొన్నారు.

**క్రికెట్ ట్రోఫీని గెలుచుకున్న శ్రీకాంత్ జట్టు :**

క్రికెట్ పోటీలలో శ్రీకాంత్ కెప్టెన్ గా ఉన్న జట్టు విజయం సాదించగా,వర్కాల చందు కెప్టెన్ గా ఉన్న జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది.జర్నలిస్టు కుటుంబ సభ్యులకు సైతం పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు.జర్నలిస్టు కరుణాకర్ కుమార్తె వైశాలి చేసిన నృత్యం సభికులను ఆకట్టుకుంది.జర్నలిస్టులు ఎం.బాలసుబ్రమణ్యం, గద్దె యాదగిరిల కుమార్తెలు ఎం.తరుణీ, మహాలక్ష్మిలు చేసిన నృత్యాలు ఎంతగానో అకట్టుకున్నాయి.కార్యక్రమంలో పాత్రికేయులు కోట్ల చంద్రకాంత్, కోరని మహేశ్,సుదర్శన్ గౌడ్ అనిల్, మాసయ్య,శ్రీకాంత్ గౌడ్, మోసిన్ ఇంద్రసేనా,గోంగుర శ్రీనివాస్,పవన్ భారతి సందీప్ కపూర్,వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**పోటీలకు అన్ని తానై నడిపించిన మేకల దామోదర్ రెడ్డి :**

క్రికెట్ పోటీల నిర్వాహణకు ప్రభాత ఉదయం మేనేజింగ్ డైరెక్టర్ మేకల దామోదర్ రెడ్డి అన్ని తానై నడిపించారు. పోటీలకు ఆయనతో పాటు సీనియర్ పాత్రికేయులు బచ్చు అంజయ్య గుప్తా, ఏపీ చారి కరుణాకర్ సాగర్, సుదర్శన్ గౌడ్, పవన్ భారతి లు కూడా సహకరించారు.

## అంగన్వాడీలకు కనీస వేతనం 18 వేలు అమలు చేయాలి

### ఎన్ కరుణ కుమారి




**మందమర్రి,ఏప్రిల్07(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీ టీచర్లకు,ఆయాలకు కనీస వేతనం రూ.18వేల రూపాయలు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ కరుణ కుమారి డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని ఏఐటియుసి యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నాలుగు సెంటర్లకు చెందిన సుమారు వందమంది అంగన్వాడీ టీచర్లు,ఆయాలు ఏఐటీయూసి (అంగన్వాడీ) యూనియన్ లో చేరారు.వీరికి ఏఐటియుసి(అంగన్వాడీ) యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ కరుణకుమారి యూనియన్ కండువాలు కప్పి,సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ..అంగన్వాడి కేంద్రాలకు పాఠశాలలకు సమానంగా ఒక పూట బడి,వేసవి సెలవులు అమలు చేయాలన్నారు.గత జూలైలో అంగన్వాడి టీచర్లు,ఆయాలను రిటైర్డ్ చేశారని,ఇంతవరకు వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేదన్నారు.తక్షణమే టీచర్ లకు రెండు లక్షల రూపాయలు,ఆయాలకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేస్తూ జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ,అదే విధంగా విధుల్లో ఉండి చనిపోయిన వారికి సైతం రిటైర్మెంట్ అయిన వారితో సమానంగా బెనిఫిట్స్ అందజేయాలన్నారు.20 సంవత్సరాల కిందట ఇచ్చిన గ్యాస్ పొయ్యిలు, కుక్కర్లు,వంటసామాగ్రి పాడైపోయాయని,అంగన్వాడి సిబ్బంది వాటిని తమ సొంత ఖర్చుతో రిపేరు చేసుకున్నారని,వెంటనే అంగన్వాడి సిబ్బందికి నూతన గ్యాస్ స్టవ్ లు,కుక్కర్లు,వంట సామాగ్రి అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కలీందర్,ఏఐటియుసి అంగన్వాడీ జిల్లా కార్యదర్శి తోకల సరస్వతి,సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ పర్యటన



**కామారెడ్డి,ఏప్రిల్07(సూర్య రేఖ)** మంగళవారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో పర్యటించ నున్నారు. మధ్యాహ్నం 12 గంటల కు ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 17వ వార్షి కోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొంటారు.అక్కడి నుండి మధ్యాహ్నం ఒకటిన్నరకు తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యాల య భవన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే మద న్మోహన్ పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థల నాయకులు పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేయాలని పార్టీ వర్గాలు తెలిపాయి.

## వైభవంగా శ్రీ సీతారాముల కళోత్సవ వేడుకలు

ఆట పాటలతో అలరించిన కళాకారులు



**మందమర్రి,ఏప్రిల్07(సూర్య రేఖ)** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శిఖర ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో గల శ్రీ కోదండ రామాలయం ఆవరణలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళోత్సవం- 2025 కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులను ఆద్యంతం ఆకట్టుకుంది.ముందుగా అతిథులంతా కలిసి నటరాజ విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.శిఖర ఆర్ట్స్ అధినేత,తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పులేటి నరేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్ మాట్లాడుతూ..శ్రీరామ నవమిని పురస్కరించుకొని ప్రతి ఏటా ఇలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.మట్టిలో మాణిక్యాల్లాంటి కళాకారులు మందమర్రిలో ఉన్నారని వీరంతా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.కళాకారులకు ప్రభుత్వ పరంగా సహాయం అందించేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను శ్రీ రాముడి భక్తి గీతంతో ప్రముఖ గాయకుడు బాలు ప్రారంభించగా కోల్ ఇండియా కళాకారుడు సాధన వేణి ప్రభాకర్ ఆర్కెస్ట్రా బృందం పాటలు,శ్రీ సాయి నాట్య కళానిలయం అశ్విని బృందం,ఆసం కళ్యాణ్ బృందం,ఏబిసిడి డాన్స్ అకాడమీ, యూట్యూబర్ సమీరా బృందం కళాకారులు పూసాల బ్రింద,బుక్యా హరిత,ప్రదర్శించిన జానపద నృత్యాలు,శాస్త్రీయ నృత్యాలు ప్రేక్షకులను అమితంగా అలరించాయి.జబర్దస్త్ ఫేమ్ ప్రముఖ మిమిక్రి కళాకారుడు గౌరేష్ చేసిన మిమిక్రీ ప్రేక్షకులను అలరించింది.అనంతరం కళాకారులను నిర్వాహకులను కమిటీ సభ్యులు శాలువలతో సత్కరించి మెమోంటోస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ నెరువట్ల రాజలింగు, శంకర్, మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి,యువ నాయకుడు రాయబారపు కిరణ్,శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటి అధ్యక్షుడు బొద్దిరెడ్డి వెంకట్ రెడ్డి,అద్యక్షుడు సంగార్తి సంతోష్,సీనియర్ కళాకారులు రాకం సంతోష్,కొండపర్తి సది,ఎర్రవేణి రమేష్,అంతడ్పుల మధు తదితరులు పాల్గొన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,